# దుశ్శాలువ

## కె. గోదావరి శర్మ

వీధిలో ఏం చేసి, ఏం చూసి వచ్చాడోగాని, వెంకటశాస్త్రి ధుమధుమలాడుతూ ఇంట్లో కొచ్చాడు. పెరట్లోకెళ్లి కాళ్లు కడుక్కొచ్చి ఇల్లంతా కలయజూశాడు. "వీడేడీ, ఈ వెధవ ?" అనడిగాడు, జనాంతికంగా.

కొడుకు ఆంజనేయశాస్త్రి గురించి వేసిన ప్రశ్న అది. ఆ ప్రశ్నకి వెంటనే సమాధానం రాలేదు.

రేడియో బల్ల దగ్గర కూచుని పేపరు చూస్తున్న చిన్నశాస్త్రి తలెత్తి, "ఇవాళ గ్రంథాలయంలో కవి సమ్మేళనంట. మన ఆంజనేయుడి క్కూడా దుశ్శాలువ కప్పి సత్కరిస్తారట. అక్కడికి వెళ్లేడు" అని చెప్పేడు, మాటల్ని వీలైనంత సాధారణంగా ధ్వనింపజేస్తూ.

వెంకటశాస్త్రి ఆశ్చర్యాన్ని ప్రకటించేడు. "ఏమిటి ? వీడి కవిత్వాన్ని మెచ్చుకుని దుశ్శాలువలు కప్పే వాళ్లూ ఉన్నారూ ?" అన్నాడు వెటకారంగా.

చిన్నశాస్త్రికి కొంచెం కోపం వచ్చినా ఏమీ అనలేదు. వెంకటశాస్త్రి అత్తగారు మాత్రం అంతా వింటున్నదల్లా కొంచెం హాస్యంగా అన్నట్టు అంది, "వాడి కవిత్వం నీకు నచ్చకపోతే ఇంకెవళ్లకీ నచ్చదుటోయ్ ? వాడీడు పిల్లలంతా వాణ్ణి అంత ఇదిగా మెచ్చుకుంటుంటేను..." అని.

"ఆఁ, ఆఁ! వాళ్లే మెచ్చుకోవాలి! చదువా సంధ్యా? సినిమాలూ తిరుగుళ్లూ చాలక కవిత్వం కూడాను వీళ్లకి" అన్నాడు వెంకటశాస్త్రి. ఇంకొకప్పుడైతే ఆంజనేయశాస్త్రినీ అతడి స్నేహితుల్నీ ఇంకా దురుసుగా తిట్టేవాడే. ఇవాళ సన్మానమూ దుశ్శాలువా అనేసరికి కొంత మెత్తబడ్డాడు.

పేరు వెంకటశాస్త్రి అయినా అతడు కోపంవస్తే కన్యాశుల్కంలో అగ్నిహోత్రావధాన్లులాగా, శాంతంగా ఉన్నప్పుడు కంఠాభరణంలో సోమావధానిలాగా ఉంటాడు. వేదం ఎనభై రెండు పన్నాలూ సుస్వరమైన కంఠంతో టేపరికార్డర్‌లాగా చదవగలడు. కాని వాటి అర్థం, దాని వెనక ఉన్న ఆధ్యాత్మిక విశేషాలూ తెలుసుకోగలిగినంత పండితుడు కాడు. అందుచేత ఆచరణ దగ్గరకి వచ్చేసరికి వంశపారంపర్యంగా వస్తున్న ఛాందసం, మూఢనమ్మకాలూ వదులుకోలేదు.

అసలతనకి మొదటినుంచీ కవిత్వమూ కళలూ అంటే సరిపడదు. అతడికెందులోనూ ప్రవేశమూ లేదు, ఆసక్తీ లేదు. ఏదో నేర్చుకున్న ముక్కామ్ముక్కా మరిచిపోకుండా వల్లె వేసుకుంటూ వార్షికం పోకుండా నాలుగిళ్లలో పౌరహిత్యం చేసుకుంటే దినం అదే గడిచిపోతుందని అతడి అభిప్రాయం. అందుకే అందొచ్చిన తమ్ముణ్ణికూడా తనతోనే తిప్పుతూ పౌరహిత్యంలో తర్ఫీదు ఇస్తున్నాడు. అంతేగాని ఈ కవిత్వాలూ సంగీతాలూ మనలాంటి వాళ్లక్కాదు అని అతడి నమ్మకం.

కాని అతని కుమారుడు ఆంజనేయశాస్త్రికి ఇంటర్‌లో ఉండగానే కవిత్వంలో అభిరుచి కలిగింది. వాళ్ల తెలుగు లెక్చరర్ ఒకాయన అభ్యుదయభావాలు కలవాడు. ఆయన తన క్లాసులో ఏదో సందర్భం కల్పించుకుని ఆధునిక కవిత్వం గురించి విద్యార్థులకి చెపుతూ ఉండేవాడు. ప్రస్తుత సమాజ స్థితిగతులు, ఇప్పుడు కవిత్వం ఎలా ఉండాలో, విప్లవ కవులూ ప్రజాకవులూ ఎలా రాస్తున్నారో మొదలైనవన్నీ చెప్పేవాడు. ఆ విషయాలు మిగతా విద్యార్థులకి ఎంతవరకు పనికొచ్చేయోగాని ఆంజనేయశాస్త్రిని మాత్రం బాగా ప్రభావితంచేశాయి. అతడు పత్రికల్లోపడ్డ ప్రతికవితా విశ్లేషణాత్మకంగా చదివేవాడు, తనకీ ఏమైనాభావాలువస్తే రాసి లెక్చరర్‌గారికి చూపించేవాడు. ఆయన శాస్త్రిని బాగా ప్రోత్సహించాడు. క్రమంగా కాలేజీ మేగజైన్ లోను, స్థానిక పత్రికల్లోనేగాక ఒకటిరెండు ప్రముఖ పత్రికల్లోకూడా అతడి రచనలు అచ్చయ్యేసరికి మిత్రులందరికీ అతడోహీరో అయిపోయాడు.

కొడుకు కవితావ్యాసంగంగురించి వినగానే మండిపడ్డాడు వెంకటశాస్త్రి. అసలు తండ్రికొడుకులిద్దరికీ ఎప్పుడూ షష్టాష్టకమే. "ఛందస్సా వ్యాకరణమా వల్లకాడా ? ఇంతోటి వీడి పాండిత్యానికి తోడు వీడు కవిత్వం వెలగబెట్టడం కూడానా ? ఒళ్లు దగ్గరపెట్టుకుచదివి ఆ బీకాంఏదో అయిందనిపిస్తే చాలు" ఇదీ అతడిఅభిప్రాయం.

కాని అతడితమ్ముడు చిన సూర్యనారాయణ శాస్త్రి ఒక్కపిసరు ఈకాలం మనిషి. ఆపదలో ఉన్నప్పుడల్లా ఆంజనేయుణ్ణి వెనకేసుకొస్తూ ఉంటాడు. "పోనిద్దూ అన్నయ్యా, చిన్నగుంటడు! వాడేదో సరదాకి నాలుగువాక్యాలురాస్తే అది కవిత్వం అయిపోతుందా, దాన్తో వాడు చెడిపోతాడా ? అయినా వాడి చదువేదో వాడు బాగానే చదువుకుంటున్నాడు కదా! మొన్న క్లాసుపరీక్షలో మార్కులూ బాగానే వొచ్చాయి"అన్నాడు సమర్థిస్తూ.

"ఊఁ ఊఁ, బుద్ధి పెడతోవలు పట్టడం ఎంతసేపు ? పిలక్కితాడుకట్టుకుని చదివేవాళ్లం మా చిన్నప్పుడు. వీడు ఇలాగే కవిత్వాలూ కథలూ మరిగేడంటే ఇహ చదువు కోటాకు వేసినట్టే! డబ్బెక్కువయిపోయి చదివిస్తున్నావాఁ కాలేజీ చదువులు ?" అని నాలుగు రోజులదాకా సణుగుతూనే ఉన్నాడు వెంకటశాస్త్రి.

ఆంజనేయశాస్త్రి కవిత్వం రాస్తున్నాడంటే అందరికంటె ఎక్కువ సంతోషించింది వాళ్ల అమ్మమ్మ. అక్షర జ్ఞానం లేకపోయినా, మనవడిమీద అభిమానంకొద్దీ అతడేదో గొప్ప కవిత్వమే రాస్తున్నాడనుకుంటుంది. అందులోనూ తాతగారి పోలికతో పుట్టేడు మరి! "మీ నాన్న కూడా పజ్యాలల్లీవారు కదుటే ? అన్నవరం సత్యనారాయణస్వామి మీద శతకం రాసేరు కూడాను" అని కూతురికి గుర్తు చేసింది ఆవిడ.

ఎవరేమన్నా అనుకున్నా ఆంజనేయశాస్త్రి కవిత్వాన్ని వదిలిపెట్టదలుచుకోలేదు. అతడికి మొదటినుంచీ తండ్రి మూర్ఖత్వం, తల్లి చాదస్తం, అమ్మమ్మ అమాయకత్వం చూస్తే ఏదో అసంతృప్తి, నిస్పృహ, వాళ్లమీద జాలీ కలిగేవి. క్రమంగా కవిత్వంలోనేగాక ఇతరత్రాకూడా అభ్యుదయభావాలు, శాస్త్రీయ దృక్పథం, తిరుగుబాటుధోరణి పెరిగాయి. కాని వాద ప్రతివాదాల్లో రచ్చగెలుస్తున్నాడుగాని ఇంట గెలవలేకపోతున్నాడు.

కారణం సెంటిమెంట్లు. ఇంటికొక్కడు మగపిల్లడు. ఆడపిల్లలందరూ పెళ్లిళ్లై అత్తారిళ్లకి వెళ్లిపోయాక ఆఖరివాడు తనొక్కడే మిగిలాడు వాళ్లకి. ఇంట్లో నలుగురు పెద్దవాళ్లకీ తనమీదే ప్రాణాలన్నీ. చూస్తూ చూస్తూ ఎలా ఎదిరించగలడు వాళ్లని ? మిగిలిన వాళ్లముందు కనీసం తన అయిష్టాన్ని ప్రకటించగలడు గాని తండ్రి మరీ అగ్గిరాముడు. తన కోపాన్ని బలహీనతగా కాక గొప్పతనంగా నిలబెట్టుకొస్తున్నవాడు. 'కోపం వస్తే మనిషిని కాను నేను. ఏమనుకుంటున్నావో!' అని బెదిరిస్తూ ఉంటాడు. 'కోపం రాకపోతే మాత్రం మనిషి ఏమిటి' అని గొణుక్కుంటాడు శాస్త్రి.

చిన్నప్పుడోసారి వెంకటశాస్త్రి ఎందుకో ప్రళయరుద్రుడై ఇంటెల్లిపాది మీదా ఒంటికాలిమీద భరతనాట్యం ఆడుతూ ఉండగా శాస్త్రికి ఓ ఐడియా తట్టింది. తన వాచకంతీసి తండ్రికి వినిబడేటట్టుగా 'తన కోపమె తన శత్రువు' పద్యం చదివాడు. దాన్తో తండ్రి పశ్చాత్తాపపడలేదు సరిగదా, "నువ్వు నాకు నీతులు నేర్పుతావురా గుంజ కక్కగట్టా" అని శాస్త్రి వీపు సాపుచేశాడు. ఆ తర్వాత మరెప్పుడూ తండ్రిని సంస్కరించే ప్రయత్నం చెయ్యలేదు శాస్త్రి.

కాని అంతకంతకీ తండ్రి అంటే నిర్లక్ష్యం, అగౌరవం పెరిగాయి. తండ్రి తిట్లకి; దెబ్బలకి మొండికెత్తి, వీలయినంతవరకు తండ్రి ఏం చెప్తే దానికి సరిగ్గా వ్యతిరేకంగా చేసేవాడు.

"ఆంజనేయశాస్త్రిట. అంతకంటె అందమైన పేరు తట్టలేదు కాబోలు! జాంబవంతుడని పెట్టవలిసింది. ఛీ ఛీ! బొత్తిగా ఈస్థటిక్ సెన్స్ లేదు. కన్నకొడుక్కి కోతిపేరు పెట్టుకునే వాళ్లని





ఏమనాలో..." ఓ సారి గొణుక్కుంటున్నట్టు ఫిర్యాదు చేశాడు— తల్లి, పినతండ్రి ఉన్నప్పుడు.

ఆ మాటలు వెంకటశాస్త్రి విననే విన్నాడు. తకిలీతో దారం తీస్తున్నవాడల్లా ఆగి, "ఏవిఁరా? నీ అందానికి ఆపేరు చాల్లేదా ఏవిఁటి? జుట్టు సోరిగాడిలా జులపాలూ నువ్వూను?" అని ఎంచేతో శాంతంగానే అడిగాడు.

"మరి చెవులకి పోగులు తీసేస్తే మీరు ఒప్పుకోరు కదా! లేకపోతే మీ ఇష్టం వచ్చినట్టే అంటకత్తెర వేయించుకుందును. పోగులు తీసేస్తే మీరొప్పుకోరు, ఉంటే కాలేజీలోఅందరూ నవ్వుతారు. అందుకని జుట్టు పెంచుకుని చెవులు కనబడకుండా ఏదో బాధపడుతున్నాను" సణుగుతూ సంజాయిషీ ఇచ్చేడు ఆంజనేయశాస్త్రి.

"అఘోరించేవు ఎవళ్లో కాలేజీలోవెధవలు నవ్వుతారంటే నువ్వెందుకు పట్టించుకోవాలి? అసలు— సహవాసదోషం— కాని బుద్ధులు పుట్టేయంటే పుట్టవూమరి?"అని అక్కడినుంచి లేచిపోయాడు వెంకటశాస్త్రి.

ఎవరైనా తన ఫ్రెండ్స్‌ని తక్కువచేసి మాట్లాడడం సహించలేడు శాస్త్రి. కాని తండ్రి అలా అనడం అలవాటైగనక పట్టించుకోవడం మానేశాడు. అతడి అభిమానానికి పెద్దదెబ్బ అతడు ఇంటర్‌లో ఉండగా తగిలింది.

కొడుక్కి ఉపనయనం తలపెట్టేడు వెంకటశాస్త్రి. పంచశిఖలు పెట్టుకోవాలని పట్టుఎట్టేడు. ఆంజనేయుడికీ తతంగం అంతా చికాకనిపించింది. "నాకిష్టంలేదు. నేనలా కాలేజీకివెళ్తే నన్నో వింత మృగాన్నిచూసినట్టు చూస్తారు"అని చెప్పిచూశాడు.

"ఏడిశారు బోడివెధవలు! వాళ్ళేదో అంటారని పంచశిఖలు వద్దంటావా? షట్కర్మలూ శాస్త్రోక్తంగాలేకపోయినాక ఇహ బ్రాహ్మడేమిటి? అంత ఎవళకీ మొహం చూపించలేకపోతే ముండమోసిన దాన్లా ఇంట్లో పడిఉండు, ఏదో కానిపనిచేస్తున్నట్టు సిగ్గుపడక్కర్లేదు."అని తెగేసిచెప్పేడు.


ఆ ఘడియ రానేవచ్చింది. మంగలాడు శాస్త్రి తలని తన అధీనంలోకి తీసుకుని నిర్దాక్షిణ్యంగా గీసిపారేశాడు. తరువాత లెక్కచూసుకుంటే నాలుగే శిఖలు ఉన్నాయి గుండుమీద. "నీ అమ్మకడుపుమాడా, ఇదేవిఁట్రా?" అని వెంకటశాస్త్రి క్షురకుడిమీద విరుచుకుపడ్డాడు.


వాడు, "పొరపాటే బాబూ" అని ఒప్పుకున్నాడు.

ఒప్పుకుంటే మాత్రం, నాలుగు అయిదెలా అవుతాయి? ఉన్న జుట్టు గొరిగించీగలరు గాని లేనిది అప్పటికప్పుడు ఎలా మొలిపించగలరు! "పంచశిఖలంటే అయిదు ఉండాలి గదా; ఆ మాత్రం నీకు బుద్ధిలేదేవిఁరా!" అని మరోసారి మంగలి మీద ఎగిరాడు.

"నాకేటి తెలుస్తాది బాబూ? అయినా ఇయ్యాలా రేపూ ఎవురూ ఒడుగులు ఇలగ సేయించడం లేదుగదా! అలవాటు తప్పిపోయింది మాకున్ను" అన్నాడు వాడు.

ఇంక ఎవరిని ఏమని ఏం ప్రయోజనం? ఆఖరికి చిన్నశాస్త్రే ముహూర్తం మించిపోకుండా ●




ఉపాయం యోచించేడు. "నెత్తిమీదున్న ఒక శిఖని మధ్యలో కొంత తీసేసి రెండుగా చేస్తే మొత్తం అయిదు సంఖ్య సరిపోతుంది కదా!" వెంకటశాస్త్రి ఈ పదత్తికి ఒప్పుకోక తప్పలేదు.

"చాలా శాస్త్రోక్తంగా చేయించాడోయ్ మీ నాన్న నీ ఒడుగు" అని ఫ్రెండ్సంతా నవ్వుతూ అంటూంటే శాస్త్రి హృదయం బాగా గాయపడింది ఆ అవమానాన్ని, దానిక్కారణమైన తండ్రి చాదస్తాన్నీ అతడెప్పుడూ మరిచిపోలేక పోయాడు

అదీ ఆ ఇంటి పరిస్థితీ, ఆ తండ్రీ కొడుకుల వ్యవహారమున్నూ.

ఇవాళ దీన్ని శాలువ మడిచి పట్టుకుని సగర్వంగా ఇంట్లోకొచ్చేడు ఆంజనేయశాస్త్రి. అతడి హృదయం ఉత్సాహంతో ఉరకలు వేస్తూంది ఇది అతడు తన స్వయం ప్రతిభతో సంపాదించినది. లతడి కవిత్వానికి ఇంత గుర్తింపు ఎప్పుడూ రాలేదు. అంటే తనూ కవేనన్నమాట!

అతడింట్లోకొచ్చేసరికి తండ్రీ, పినతండ్రీ అప్పుడే భోజనాలక్కూచున్నారు ఎడంచేత్తోటే శాలువ అందుకుని చూశాడు చినశాస్త్రి. ఆ తర్వాత అది చేతులు మారింది. మౌనంగానే తిరిగి దాన్ని అందుకున్నాడు శాస్త్రి.

తన ఇంటి సంగతి తనకి తెలిసిందే అయినా ఎవరూ తనని ప్రశంసించకపోవడంతో అతడి ఉత్సాహం అంతా చల్లారిపోయింది. చిన్నాన్న అయినా ఒక్క మంచి మాట అంటే ఏం పోయింది? శాస్త్రి చిన్నబుచ్చుకున్నాడు.

అది గమనించాడు చినశాస్త్రి. "ఊఁ అయితే దీన్ని 'దుశ్శాలువ' అని ఎందుకంటార్రా ఆంజనేయుడూ?" అనడిగాడు సరదాగా

శాస్త్రికి వెంటనే సమాధానం తోచలేదు.

"మంచి పనికి ఇచ్చిన మంచి శాలువ కదా, 'సత్శాలువ' అనక 'దుశ్శాలువ' అని ఎందుకన్నట్టు?" ప్రశ్న మళ్ళీ వివరించాడు చినశాస్త్రి.

ఆంజనేయశాస్త్రి చురుగ్గా ఆలోచించాడు. "ఒంటి బ్రాహ్మడు ఎదురైతే దుశ్శకునం అంటారు. బ్రాహ్మలు ఎక్కువగా దీన్ని వేసుకుంటారు. అంచేత ఒంటి బ్రాహ్మడితోబాటు వాడి ఒంటిమీదున్న శాలువ కూడా..." అని అర్థోక్తిలో ఆపేశాడు

"అఘోరించేవు, వెధవ తెలివితేటలూ నువ్వూను." అని వ్యాఖ్యానించేడు వింటున్న

## దుశ్శాలువ

వెంకటశాస్త్రి.

ఇంతలో వాళ్ళ అమ్మమ్మ వచ్చింది అక్కడికి. మనవడి ఘనకార్యం విని పొంగిపోయింది. "చెప్పేను కాదుటే నేను? వీడికి వాళ్ళ తాతగారి పోలికే అంతాను" అని కూతురితో చెప్పింది.

"అమ్మమ్మా, ఆ శాలువ నీకే" అన్నాడు ఆంజనేయశాస్త్రి. అతడి మనసు ఇప్పుడు ఉల్లాసంగా ఉంది.

"నాకెందుకురా నాగన్నా నువ్వు కష్టపడి సంపాదించుకున్నదీ" అని మొహమాటపడింది ముసలావిడ.

"అలా కాదమ్మమ్మా! చలికాలంలో కప్పుకోడానికి పనికొస్తుంది నీకు" అన్నాడుశాస్త్రి. అలా అంటున్నప్పుడు చిన్నప్పుడుచదివిన ప్రేమ్‌చంద్ కథ 'ఈద్‌గాహ్' గుర్తొచ్చింది. అందులో అవ్వకి పటకారు కొనిచ్చిన మనవడిలాగే ఫీలయ్యాడు.

"నాకు నా బూర్నీసుఉంది కద్రటా! పోనీలే, ఆ మాట అన్నావు, అంతేచాలు" అని మురిసిపోయింది ఆవిడ.

శాస్త్రి శాలువతీసుకెళ్లి తన పెట్టెలో భద్రంగా దాచాడు.

కొన్నాళ్లకి, మూఢాలూ శూన్యమాసమూ

### బ్రదుకు తీరు

పెట్టిన మొక్కలు కొన్ని
పెట్టినట్లే ఉండిపోతాయి
పడి మొలచినవి
విజృంభిస్తాయి!
'పూహో' అంటూ పెంచిన పిల్లలు
ముడుచుకుపోతూ ఉంటారు
గాలికీ ధూళికీ పెరిగినవారు
దుక్కలల్లే ఉంటారు!
అల్లా అని — మొక్కలను
నాటకుండా ఉండలేం —
పిల్లలను గాలికి
వదలివేయలేం —
వేటి బ్రదుకు వాటిది!
ఎవరి బ్రదుకు తీరు వారిది!

— పైడిపాటి సుబ్బరామశాస్త్రి

వెళ్లేక, పెద్ద గాలీవానా తుపానూవచ్చింది ఇల్లంతా కురుస్తూ ఉండడంవల్ల కూచోడానికీ నిలబడడానికీ చోటులేక నానా భీభత్సంగానూఉంది వెంకటశాస్త్రికీ చినశాస్త్రికీ ఈ మధ్య చేతినిండా పనిలేకపోవడంవల్ల ఇల్లు అయ్యవారి నట్టిల్లులాగేఉంది. పల్లెటూళ్ళో గోష్పదమంత కొంప్ర ఉందన్నమాటే గాని అదెప్పుడూ బాపనవ్యవసాయమే అంచేతకూడా ఇల్లు ఎలా ఉండాలో అలా ఉంది.

దీనికితోడు కరువులో అధికమాసం అన్నట్టు ముసలావిడకి అంపకంపాలమీద ఉష్ణం. ఓ దగ్గిర మంచంవెయ్యడానికి లేదు, వేసినమంచం అరగంటసేపు అక్కడ ఉంచడానికిలేదు, ఈ ముసురెప్పుడు తగ్గుతుందాఅని మీన మేషాలు లెక్కపెడుతూ కూచున్నారు ఇంటిల్లిపాదీను.

ధర్మాసుప్రతి అరఖు ఎన్నాళ్ళు వాడినా ఫలితం ఉండదని చినశాస్త్రి వీధిచివరఉన్న ప్రైవేటు డాక్టర్ని పిలుచుకొచ్చాడు. ఆయన ఫీజుకీ ఆయన కొనమన్న మాత్రలకీ నలుగురిదగ్గర ఉన్న డబ్బులూ ఊడ్చి ఇవ్వాల్సివచ్చింది. రేపీవాన తగ్గకపోతే ఎలాగాఅని వెంకటశాస్త్రి మనసులోభయంముసురుగాపట్టుకుంది

ఆ సాయంత్రం ముసలావిడకి జర్వం ఎక్కువైంది. ఇంట్లో ఉన్న కుక్షిణిబొంతలూ, చింకిదుప్పట్లూ అన్నీ ఆవిడ మంచం మీదే ఉన్నాయి. అయినా చాలడంలేదు. నాల్రోజులై ఎండ మొహం చూడక పోవడాన్ని అన్నీ తడితడిగా వాసనగా ఉన్నాయి

"ఆంజనేయుడేడీ? వాడి కవి సమ్మేళనం శాలువా కప్పితే వెచ్చగా ఉంటుంది" అన్నాడు చినశాస్త్రి.

ఆంజనేయశాస్త్రి అయిపులేదు.

"ఏడీ ఈ వెధవ? ఇంత వానలోనే కాలెగరేసుకుంటూ వెళిపోయేడా ఊరిమీదకి? రోడ్లన్నీ సర్వే చేసి అక్కడ హాజరు వేయించుకోకపోతే ఒప్పుకోరు కాబోలు వాడి ఫ్రెండ్సు.." తన సహజ ధోరణిలో అన్నాడు వెంకటశాస్త్రి.

"పోనిద్దురూ. పొద్దుట్నించి గోలా ఇంటో కూచుని ఎంతసేపుంటాడు? తోచొద్దూ వాడికి మాత్రం?" అంది భార్య.

"వాడి పెట్లో కాబోలు పెట్టేడు ఆ శాలువ. చూడు, తీసుకురా" అని తమ్ముడికి పురమాయించేడు వెంకటశాస్త్రి.

పెట్లో శాలువలేదు. ఇల్లంతా గాలించేరు. "ఎక్కడ పెట్టేడు చెప్మా" అని ఆశ్చర్యపడ్డారు, చికాకుపడ్డారు, అంతా.

# విద్యార్థి లోకం వ్యాసరచన పోటీలో ప్రత్యేక బహుమతి రు. 150/-లు పొందిన వ్యాసం

## మా విద్యార్థిలోకం ఆశయాలు

విద్యార్థుల ప్రధానాశయం విద్యార్జన. విద్య ద్వారా విజ్ఞానాన్ని సంపాదించటం, ఆ సంపాదించిన విజ్ఞానాన్ని సక్రమ మార్గంలో దేశాభ్యున్నతికి వినియోగించటం, తద్వారా తన జీవన భృతిని సంపాదించుకొని, వ్యక్తిగత జీవితాన్ని కూడా సుఖమయం చేసుకోవటం విద్యార్థుల ఆశయాలు.

కాని, ప్రస్తుత పరిస్థితులలో విద్యార్థుల ఆశయాలు అణచివేయబడినాయి. పవిత్రమైన విద్య కలుషిత రాజకీయాలతో నిండిపోవటం దీనికి ఒక కారణము. ప్రస్తుతము విద్యార్థుల ఆశయాలు ఏ విధంగా రూపుదాల్చాయంటే, ఏదో విధంగా బతకడానికి సరిపడ విద్యని అభ్యసించాలనే తప్ప విజ్ఞానాన్ని ఆర్జించాలనే తపన చాలమంది విద్యార్థులలో కనపడుటలేదు.

### రచయిత పరిచయం



"స్వస్థలం పశ్చిమగోదావరిజిల్లా తణుకు తాలూకాలోని కొత్తపల్లి అగ్రహారం. ప్రస్తుతం విశాఖపట్టణంలో బి. వి. కె. కాలేజిలో బి. ఎ. మూడవ సంవత్సరం చదువుతున్నాను. ఇప్పటివరకూ కళాశాలలో నిర్వహించిన వ్యాస రచనా పోటీలలో బహుమతులు వచ్చాయి. కాని ఒక పత్రిక నిర్వహించిన పోటీలో బహుమతి రావడం ఇదే ప్రథమం. ఆ బహుమతినిచ్చి ప్రోత్సహించిన ఆంధ్ర సచిత్ర వార పత్రికకు నా కృతజ్ఞతలు."

**మల్లంపల్లి వెంకట సుబ్రహ్మణ్యం**

అదిగాక, చదివే చదువుకీ, చేసే ఉద్యోగానికి ఏమాత్రమూ సంబంధము ఉండటములేదు.

ఇకపోతే, మా విద్యార్థిలోకం ఎదుర్కొంటున్న సమస్యలు అనేకం ఉన్నాయి. విద్యాలయాలలో ప్రవేశించటమే కష్టం. ప్రవేశించిన తరువాత పాఠ్య పుస్తకాలు సంపాదించటం ఒక యజ్ఞం. ఆ పుస్తకాలలో ఉన్న అవకతవకలను దాటి పరీక్ష వ్రాసి ఉత్తీర్ణులవటం చాల కష్టం.

కొన్ని విద్యాలయాలలో పూర్తి సంఖ్యలో ఉపాధ్యాయులు ఉండరు. ఒకవేళ ఉన్నప్పటికీ వారు సరిగా తమ బాధ్యతలను నిర్వహించరు.

విద్యాలయాలలో రాజకీయాలు ప్రవేశించుటవలన విద్యార్థుల ఆశయాలు అణగారిపోయాయి. రిజర్వేషనులు, ఉత్తరాయణాలు, దక్షిణాయణాల వలన నిజమైన అర్హత, ఆసక్తి ఉన్న విద్యార్థులు అణచివేయబడుతున్నారు. కీలక రంగమైన విద్యారంగంలో ఈ రకమైన అవినీతి ప్రబలడంవలన మిగిలిన రంగాలు కూడ కలుషిత మవటానికి అవకాశము కలుగుతున్నది.

కొన్ని కళాశాలలో గ్రంథాలయ, వసతులు సరిగా లేకపోవటంవలన చాలమంది విద్యార్థులు ఇబ్బంది పాలవుతున్నారు.

వీటన్నింటికంటె నేటి పరీక్షా విధానము అనేక లోపములతో నిండియున్నది. విద్యార్థులలో విజ్ఞానాన్ని కొలవటానికి ఈ విధానము సరియైనది కాదు. ఉదాహరణకి మొదటనుంచీ శ్రద్ధగా చదివిన విద్యార్థికంటె పరీక్ష రేపనగా రాత్రి గైడు కొని చదివిన విద్యార్థి ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణుడవుతున్నాడు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా పరీక్ష విధానాలను మార్చడం అనేది విద్య యొక్క ఔన్నత్యాన్ని కించపరిచేదిగా ఉంది.

పై సమస్య లన్నింటినీ ఒక రోజులో పరిష్కరించడం అనేది సాధ్యపడేది కాదు. ముందర విద్యార్థులు తమ ఆశయసిద్ధి కోసం దీక్షతో కృషి సలపాలి. ఉపాధ్యాయులు కూడా వారికి పూర్తి సహకారాన్ని అందజేయాలి. ప్రభుత్వమువారు కూడా విద్యార్థులకు అవసరమయ్యే అన్ని సదుపాయాలను కల్పించి వారి అభివృద్ధికి దోహదము చేయవలెను.

ముఖ్యంగా విద్యార్థులు పూర్తిగా విద్యార్జన మీదే తమ దృష్టిని కేంద్రీకరించాలి. మా విద్యార్థిలోకం యొక్క ఆశయాలను ప్రజలు ప్రభుత్వము సఫలీకృతము చేయుటకు సహకరించుట ద్వారా ఉత్తమ పౌరులను దేశానికి అందజేయవచ్చును. ★

## దుశ్శాలువ

ఎనిమిదవుతూంటే నీళ్లోడుతూ వచ్చాడు ఆంజనేయశాస్త్రి. బట్టలూ తలా అంతా తడిసిపోయి ఉన్నాయి. చేతిలో ఏదో కాగితం పొట్లం తడిసిపోకుండా భద్రంగా తెచ్చేడు.

"ఏవోయ్! దొరగారికి ఇప్పటికి ఇల్లు గుర్తొచ్చిందేవిటి? అదేమిటి ఆ పొట్లం చేతిలో?" అనడిగేడు వెంకటశాస్త్రి.

"అమ్మమ్మకి" అని క్లుప్తంగా చెప్పి, పొట్లం పినతండ్రి చేతికిచ్చి, తను బట్టలు మార్చుకునె ప్రయత్నంలో పడ్డాడు ఆంజనేయశాస్త్రి.

చినశాస్త్రి పొట్లం కొద్దిగా విప్పి అందులోకి చూస్తూ, "ఇవన్నీ ఏమిట్రా? ఎక్కడివి డబ్బులు నీకివన్నీ కొనడానికి?" అనడిగి, వెంటనే ఏదో స్ఫురించి, "కొంపదీసి నీ శాలువగాని ." అని ఆగేడు, అనుమానంగా చూస్తూ.

"ఔను. కొంపతియ్యడం ఎందుకూ? శాలువా అమ్మేశాను." నిర్లిప్తంగా చెప్పి ప్యాంటు జేబులోంచి మిగిలిన డబ్బులు తీసి పినతండ్రి చేతికిచ్చేడు శాస్త్రి.

"అమ్మేసేవూ?" అని నోరు తెరుచుకుని ఉండిపోయేడు వెంకటశాస్త్రి.

"ఔను. మనకి ఉపయోగం లేనప్పుడు ఇంకెందుకూ అది? మనకెన్నో అవసరమైన ఖర్చులు ఉండగా..."

"ఐతే మాత్రం? ఇలా ఇంటో వస్తువులు తీసుకెళ్లి బజార్లో అమ్ముకోవడం ఇంటావంటా ఉందిరా? అందులోనూ శుభవా అని కొత్త బట్ట." వెంకటశాస్త్రి ఇంకా ఆశ్చర్యపోతూనే ఉన్నాడు.

"ఏం? తప్పేమిటి? మన అవసరానికి అది ఇలా పనికొచ్చింది" తనని తాను సమర్థించుకుంటూ అన్నాడు శాస్త్రి.

"కాని శాలువ శాలువగా కూడా పనికొస్తుంది కదరా! ఇందాకా అమ్మమ్మకి బాగా చలిగా ఉంటే కప్పడం కోసం ఇల్లల్లా వెతికేం. ఉంటే పనికొచ్చేది కదా!" అన్నాడు చినశాస్త్రి, పొట్లంలోంచి ఏపిల్సూ, బత్తాయిలు, గ్లూకోజు పేకెట్ తీసి స్టూలుమీద పెడుతూ.

అవన్నీ చూసిన ముసలమ్మగారు కలగజేసుకుని, "పోనీయ్రా! చిన్నవెధవ ఏదో చేసేడు" అంది హీనస్వరంతోనే.

ఆంజనేయశాస్త్రి అమ్మమ్మ మంచందగ్గరకి వెళ్లికూచున్నాడు. "నువ్వుచెప్పు అమ్మమ్మా! ఈ శాలువకాంపోతే ఇలాంటిది ఇంకోటి సంపాదించుకోలేనూ నేను? అంతకన్న నువ్వు, నీ ఆరోగ్యం ముఖ్యంకాదూ మాకు?" అనడిగాడు గారంగా.

"మా నాయనే, మా తండ్రే! ఎంత పెద్ద బుద్ధిరానీది!" అని పొంగిపోయింది ఆవిడ. మనవడి చేతులుపట్టుకు నిమురుతూ, "ఎందుకు సంపాదించలేవురా? ఇలాంటివి బోలెడుశాలవలూ, సన్మానాలూ వొస్తాయి నీకు... చెప్పేనుకదుటే, వీడు వాళ్ల తాతగారి పోలికనీ! అంతవాడూ అవుతాడు......" అని ఆయాసపడుతూ శ్వాసపీల్చుకుంది ఆవిడ.

వెంకటశాస్త్రి మొట్టమొదటిసారి కాబోలు, కొడుకునైపు మెచ్చుకుంటూ చూశాడు. ★